# Dr. B.R.R. Govt Degree College

Jadcherla, Mahabubnagar

## Department Of Telugu

## Students' Group Project Work

## 2021 -2022

## TOPIC: Padyam – Pata (Poem – Song)

Scanned with OKEN Scanner

Dr. B. R. R. Government Degree College, Jadcherla, Mahbub Nagar

## Department of Telugu

## Certificate

Academic year 2021 - 22 Project work prescribed for BA / BCom / B.Sc first / second / thirdyear students -the advice of the supervisor , completed and submitted as per instructions. Topic - padyam - pata (poem - song)

| S.No | Admission No | Name Of the Student | Group | Sign |
|---|---|---|---|---|
| 1 | 210330064411010 | D.Swathi | MPC E/M I st | D. Swathi |
| 2 | 210330064411012 | D.hanumanthu | ,, | Hanu |
| 3 | 210330064411013 | D.Nandini | ,, | Nandini |
| 4 | 210330064411014 | E.Rajitha | ,, | Rajitha |
| 5 | 210330064411015 | E.Laxmi | ,, | Laxmi |
| | | | | |

This is to certify that these students have completed the above project work as a team

Supervisors
(R. Ramadevi)

Head of the Department

Principal

PRINCIPAL
Dr.B.R.R. Government Degree College
Jadcherla

Scanned with OKEN Scanner

**2. Project Name :-**
**Padyam Pata**
**(Poem & Song)**
**No of students Participated:5**

**Need of the Project**:- Both the poem and the song are ancient literary processes. Because of this poem song, the society in the ancient times has provided more information to the development of the society with their knowledge and skills.

**Project aims & Objectives-**

1.Learning about the structure of Poem & song.
2.Learning writingMethods of poem song
3.To know the biography of distinguished poets of modern times through poetry.
4.To know how the song is useful for social consciousness in today's society.

**Project Outcomes:-**

Through this project the students learned about the origins of the poem and how the poem came into being.How to structure the poem, what are some of the rhythmic patterns in the poem, how the song is useful for social consciousness in today's society.The life features of famous poets who have excelled in poetry works in modern times have been informed. This project has explained how much the need of songs has been in modern times.

Scanned with OKEN Scanner

# -: పద్యం - పాట :- 

## -: ఉపోద్ఘాతము :-

### పద్య - వైవిధ్యం :-

వస్తు, రూపాల్లో పద్య/కవులు ఎన్నో ప్రయోగాలు చేశారు. భావానుగుణమైన ఛందస్సులు ఎంపిక చేసుకోవడంలో, ఇతివృత్తాన్ని కవిత్వంగా మలచడంలో వారిలో వైవిధ్యం ప్రదర్శించారు. ఆనాటి కాల పరిస్థితుల ప్రభావం వారిపై అధికంగా ఉండేది. ఛందస్సులో మార్గ, దేశి పద్ధతులు అనుసరించారు. దేశి పద్యాలకు ఎలాంటి ప్రత్యేకతల్లు.

దేశి ఛందస్సులో పాటల రచనలు చేసినవారు పాల్కురికి సోమనాథుడు. ఆయన బసవపురాణం గొప్ప ద్విపద కావ్యంగా కీర్తికెక్కింది. మరల ఇంద్రగోపాలు, ఒక సూర్యగ్రహంలో ద్విపద సామాన్యులు పాడుకునే పాటలా ఉంటుంది. పాల్కురికి సోమన వేసవి కడగండ్లను అద్భుతమైన ద్విపదల వర్ణించారు.

లాకి కడి కనువిచ్చి నలిపి మిడింటి / జలజల రెక్కల నరులించి నీళ్ల
గమ్మన గాల్చి కంఠంబు తిప్పి / యలుకున నీడలు చక్కల్ప కదుల్త
నికరించి మొదుపాటి నీకి మిన్నూటి / కొకొర కుట్లని కూయుత యున్న

నిద్రలేచిన కోడి కూసేటప్పుడు దాని స్వాభావిక చేష్టలు ఇందులో వర్ణించారు. సరళమైన తెలుగు పదాలు, అంత్యప్రాసలు ఆకట్టుకునేలా కూర్చారు.

బమ్మెర పోతన పద్యాలు భక్తిరసానికి కాక పద/మాధుర్యానికి ఉదాహరణలుగా నిలుస్తాయి. ఆయన రచించిన భాగవతం నవరసాల సమ్మేళనం. భావానికి తగిన భాష, భావంతో పాటు పదగత శబ్దాలు. ఆ భావాలను తేజోవంతం చేసే అలంకారాలు పోతన పద్యాల కనిపించే విశేష్ట గుణాలు.

సీ. మందార మకరంద మాధుర్యమున దేలు
మధుపంబు వోవునే? మదనములకు
నిర్మల మందాకినీ వీచికల దూగు
రాయంచ సనునె? తరంగిణులకు
లలిత రసాల పల్లవ ఖాదియై చొక్కు
కోయిల సేరునే కుటజములకు
పూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరక
మరుగునే సాంద్ర నీహారములకు
అంబుజోదర దివ్య పాదారవింద
చింతనామృత పాన విశేష మత్త
చిత్తమేరీతి నితరంబు జేర నేర్చు?
వినుత గుణశీల మాటలు వేయునేల?

ఈ సీసపద్యంలో పోతన భక్తితత్త్వాన్ని వర్ణించాడు. ఆయన చెప్పాలనుకున్న భావానికి బలం చేకూర్చే ఉపమానాలను ఎంపిక చేసుకున్నాడు. 'మ' కారం ఆద్యక్షరమయ్యే మందార, మకరంద, మాధుర్య, మధుపం వంటి శ్రవణపేయమైన పదాలు ప్రయోగించాడు.

మందార పుష్పాల మకరందంలో తేలియాడే తుమ్మెద ఉమ్మెత్త పుష్పాల వైపు పోతుందా? స్వచ్ఛమైన గంగా తరంగాలలో తేలియాడే రాజహంస పిల్లకాలువల వంక చూస్తుందా? లేమావి చిగుళ్ళు రుచి ఆస్వాదించి మత్తుగా పాడే కోయిల పిచ్చిమొక్కలవైపు వెళ్తుందా? చంద్రుని వెన్నెలను ఆరగించే చకోరపక్షి మంచును ఆశిస్తుందా? శ్రీమహావిష్ణువు దివ్యమైన పాదాలను స్మరించి తన్మయత్వం పొందే భక్తుని హృదయం ఇతర మార్గాల వైపు వెళ్ళదు అని చెప్పడానికి.

నిజమైన భక్తుని భగవంతుని స్మరణ తప్ప ఇతర విషయసుఖాలు ఆకర్షించలేవని కవి ఉద్దేశం. చెప్పాలనుకున్న భావాన్ని కవి ఎంతో హృద్యంగా మనోహరమైన ఉపమల, అలంకారాల జోడించి చూపించాడు ఈ పద్యంలో గమనించవచ్చు.

సీస పద్యంలో ఉండవలసిన ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్య గణాలలో కూడిన ఛందాలలో ఇమడ్చడం కవి ప్రతిభకు తార్కాణం.

లోకోక్తిగా సమయస్ఫూర్తితో చెప్పే పద్యాలను చాటువులు అంటారు. అయితే తెలిసిన అనుభవాలను, చూసిన దృశ్యాలను చమత్కారంగా అప్పటికప్పుడు పద్యరూపంలో చెప్పేవారన్నమాట. శిల్పం, పదాల సొగసులు ఉండవచ్చు. లేకపోవచ్చు. పద్యాల వల్ల కవి జీవిత విశేషాలు. ఆనాటి చారిత్రక, సామాజిక విషయాలు తెలుస్తాయి. శ్రీనాథుడు ఇలా వర్ణించాడు.

కం. సిరిగల వానికి చెల్లును
తరుణులు పదియారువేల తగ పెండ్లాడన్
తిరిపెమున కిద్దరాండ్రా
పరమేశా ! గంగ విడుము పార్వతి చాలున్

కవి భావన శివుడు అనే భార్య గంగాదేవిని వదిలిపెట్టాలనడం కాదు. నీటికి ప్రతిరూపమైన గంగను ప్రజల దప్పిక తీర్చడానికి భూలోకానికి పంపుమని శివున్ని వేడుకున్నాడు. ఆనాటి కరువుకు స్పందించిన కవి సద్యస్ఫూర్తితో కందపద్యంలో చమత్కరించాడు. ఈ పద్యంలో యతి ప్రాసలను గమనించండి.